వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
మంగళవారం 29 సెప్టెంబరు 2026

# వర్తక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నప్రసాద కార్యక్రమం

## 6000 మందికి పైగా భక్తులు అన్నప్రసాదం స్వీకరణ



పాల్వంచ సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ: వర్తక సంఘం ఆధ్వర్యంలోని శ్రీ ఈశ్వర్ గణేష్ మహల్ పందిరి వద్ద శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామివారి నవరాత్రి మహోత్సవాల ముగింపు సందర్భంగా ఈరోజు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 6000 మందికి పైగా భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు, వర్తక సంఘం కన్వీనర్ శ్రీ చలవాది ప్రకాష్ మాట్లాడుతూ, శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామివారి నవరాత్రి మహోత్సవాలు భక్తుల సహకారం, దాతల సేవాభావం, కమిటీ సభ్యుల అహర్నిశల కృషితో విజయవంతంగా జరిగాయని తెలిపారు.

నవరాత్రి ఉత్సవాలకు రూ.3,000కు పైగా విరాళంగా అందించిన వారికి స్వర్ణ లక్ష్మీ జ్యువెలరీ అధినేత శ్రీ ఆడెపు నాగరాజు--భువన దంపతుల సహకారంతో ఐదు బంగారు నాణేల బహుమతి డ్రా నిర్వహించినట్లు తెలిపారు. ఈ డ్రాలో జ్యోతి స్వీట్స్, ఆరంజ్ మెడికల్స్, అపోలో మెడికల్స్, శ్రీ వెంకటేశ్వర క్రాకర్స్, శ్రీ సీతారామ ఆటోమొబైల్స్ విజేతలుగా నిలిచినట్లు చలవాది ప్రకాష్ తెలిపారు. అలాగే ఈ తొమ్మిది రోజుల నవరాత్రి మహోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు అహర్నిశలు శ్రమించిన చలవాది ప్రకాష్ రాజ్యలక్ష్మి దంపతులను మరియు ఉత్సవ కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ముఖ్యంగా ప్రధాన కార్యదర్శి గూడెపు శ్రీనివాస్, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, మహిళా సేవాదళ్ అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి, అలాగే ఉత్సవాల నిర్వహణలో విశేష సహకారం అందించిన మార్వాడి మిత్రమండలి సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు పెండ్యాల కృష్ణ, ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరియు వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, దోగిపర్తి సతీష్, రాయపూడి ప్రదీప్, కొప్పర్తి వీరబాబు, శ్రీనివాస్ పెండ్యాల సతీష్ మనోజ్ కుమార్ పూనాం ప్రవీణ్ ఉప్పల ఇంకా అనేకమంది తదితరులు పాల్గొన్నారు. శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామివారి నవరాత్రి మహోత్సవాలను విజయవంతం చేసిన ప్రతి భక్తుడికి, దాతలకు, వ్యాపారవేత్తలకు, మహిళా సేవాదళ్ సభ్యులకు, మార్వాడి మిత్రమండలికి, కమిటీ సభ్యులకు ఉత్సవ కమిటీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామివారి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.



## జనసేనలోకి మిద్దెల హరి, సత్రవాడ ప్రవీణ్

శ్రీకాళహస్తి( వాయిస్ టుడే) సెప్టెంబర్ 28: శ్రీకాళహస్తి రాజకీయాల్లో కీలక పరిణామం పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్న నేతలు శ్రీకాళహస్తి:నియోజకవర్గ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేసిన మాజీ ఆర్టీసీ రాష్ట్ర వైస్ చైర్మన్, మాజీ ఆప్కో డైరెక్టర్, శ్రీకాళహస్తి మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ మిద్దెల హరి, టీడీపీకి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే సత్రవాడ మునిరామయ్య కుమారుడు సత్రవాడ ప్రవీణ్ జనసేన పార్టీలో చేరారు. సెప్టెంబరు 25న ఉపముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో వీరిద్దరూ జనసేన కండువాలు కప్పుకున్నారు.ఈ సందర్భంగా మిద్దెల హరి మాట్లాడుతూ. వైఎస్సార్‌సీపీలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి చుట్టూ ఉన్న కొన్ని శక్తుల కారణంగా తాను ఇబ్బందులు ఎదుర్కొన్నానని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ ఆలోచనలు, ఆశయాలకు ఆకర్షితుడై జనసేనలో చేరినట్లు తెలిపారు.

పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కూటమి నాయకులు, జనసేన సీనియర్ నాయకులతో కలిసి పనిచేస్తామని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన అభ్యర్థుల విజయానికి సమష్టిగా కార్యాచరణ చేపడతామని పేర్కొన్నారు. త్వరలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో భారీ సభ నిర్వహించనున్నట్లు హరి తెలిపారు. ఈ సభలో వైఎస్సార్‌సీపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు జనసేనలో చేరే అవకాశం ఉందని పేర్కొన్నారు. జనసేనలో చేరే వారిని ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే సహించబోమని, పార్టీలోకి వచ్చే నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.పవన్ కళ్యాణ్ ఆలోచనలు, ఆశయాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించడం తమకు స్ఫూర్తినిచ్చిందని హరి పేర్కొన్నారు. అలాంటి నాయకుడి అడుగుజాడల్లో నడవడం తనకు అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.మిద్దెల హరి, సత్రవాడ ప్రవీణ్ జనసేనలో చేరికతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలపై చర్చ మొదలైంది. స్థానిక రాజకీయాల్లో ఈ చేరికల ప్రభావం ఎలా ఉంటుందన్నది రానున్న రోజుల్లో స్పష్టమయ్యే అవకాశం ఉంది.



## ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా 'సేవా పక్వాడా'

ముదిగొండ మండలం సెప్టెంబర్ 28 వాయిస్ టుడే : ఖమ్మం 'మేరా యువ భారత్' మరియు ప్రజ్వల యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో 'సేవా పక్వాడా' కార్యక్రమంలో భాగంగా ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పలు సేవా, చైతన్య కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి, పరిసరాల స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం సేవా పక్వాడా పోస్టర్‌ను ఆవిష్కరించి, విద్యార్థులందరితో సేవా ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా యువజన అధికారి ఎం. వెంకట్ రాంబాబు మాట్లాడుతూ.. యువత సమాజ సేవలో ముందుండాలని, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతను నిత్య జీవితంలో అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మల్లిక, మై భారత్ వాలంటీర్ గుడిమల్లం మాధురి, ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుళ్లకు పదోన్నతి: సీఐ మురళి అభినందనలు

ముదిగొండ మండలం సెప్టెంబర్ 28 వాయిస్ టుడే : స్థానిక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుళ్లు కిషోర్, ఆలు నాయక్ ఇటీవల పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముదిగొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) మురళి వారిని ఘనంగా సత్కరించి, అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... పదోన్నతి పొందిన సిబ్బంది తమ విధులను మరింత బాధ్యతాయుతంగా, నిబద్ధతతో నిర్వహించి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. శాఖాపరంగా అందించే సేవల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్లు (ఎస్‌ఐ) కృష్ణ ప్రసాద్, అశోక్ లతో పాటు స్టేషన్ పోలీస్ సిబ్బంది పాల్గొని సహచరులకు శుభాకాంక్షలు తెలిపారు.



## పెద్దమండవలో ఉచిత పశువైద్య శిబిరం

ముదిగొండ మండలం సెప్టెంబర్ 28 వాయిస్ టుడే : మండల పరిధిలోని పెద్దమండవ గ్రామంలో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ లంకెల కోటిరెడ్డి రెడ్డి మరియు గ్రామ ఉపసర్పంచ్ కుక్కల సైదులు సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన శిబిరంలో పశువులకు సోకే వ్యాధులకు చికిత్సలు, చూడి పరీక్షలు నిర్వహించడంతో పాటు దూడలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. అనంతరం వనంవారి క్రిష్ణాపురం పశువైద్యులు డాక్టర్ యం. రమేష్ బాబు మాట్లాడుతూ.. రైతులు పాడి గేదెలకు సకాలంలో ఎద సూదులు వేయించి, మేలుజాతి దూడల ఉత్పత్తి కోసం కృషి చేయాలని సూచించారు. అలాగే పశువుల పోషణకు అవసరమైన గడ్డి పెంపకంపై బయోమాస్ వంటి సమగ్ర ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ పి. అశోక్, గోపాల మిత్ర సూపర్ వైజర్ ఎం. వెంకటేశ్వరరావు, ట్రైనీ డాక్టర్లు కనక బిందు, అఫ్రోజ్, నోహిత మనోహర్ పాల్గొన్నారు. వీరితో పాటు పశువైద్య సిబ్బంది అనిత, భారతి, ఇమ్రాన్ ఖాన్, గోపాల మిత్రులు సైదులు, నరేష్, నరసింహా, రాంపరశు మరియు గ్రామ పెద్దలు తాటి బాబు, కోడె బాబు,సింగు వెంకయ్య, పఠాన్ మస్తాన్ ఖాన్, వీర నారాయణ,తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి అండర్ 17 బాలుర విభాగంలో షటిల్ బ్యాడ్మింటన్‌కి ఎంపికైన టీజీ జెన్కో డి ఏ వి హై స్కూల్ విద్యార్థులు

నాగార్జునసాగర్ సెప్టెంబర్ 28 వాయిస్ టుడే: డిఏవి హై స్కూల్ నాగార్జునసాగర్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఎస్ ఉజ్వల్ 10వ తరగతి, ఆర్ హరి ప్రసాద్ 8వ .తరగతి మరియు స్టాండ్ బై గా బాల ఆదిత్య 7వ తరగతి విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికైనారు. 24 అక్టోబర్ 2026 నుండి 26 అక్టోబర్ 2026 వరకు ఢిల్లీ లో జరగబోయే డి ఏ వి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనారు గత నెల ఆగస్టు 22, 23 తేదీలలో జరిగిన డి ఏ వి రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ కాంపిటీషన్ ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి గెలుపొంది బాయ్స్ టీమ్ జాతీయ స్థాయికి ఎంపికైనారు ఎంపికైన విద్యార్థులను జెన్కో సీఈ వి మంగేష్ కుమార్ ఎస్ఈ , టి వెంకటరమణ సివిల్ ఎస్. సి డి.రామకృష్ణారెడ్డి, ఈ ఈ ఏవి. సత్య శివకుమార్ ఎస్ ఏ ఓ డి శిరీష డిఏవీ (ఏ ఆర్ ఓ) జి ఆర్ కె ప్రసాద్ గారు ప్రధాన ఉపాధ్యాయులు జె.పవన్ కుమార్ పీఈటీసాయికృష్ణ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని అభినందించారు.



## రొయ్యపల్లి గ్రామ సర్పంచ్ అంతారం పోచ గౌడ్ జన్మదిన వేడుకలు

నర్సాపూర్ (వాయిస్ టుడే) : హత్నూర మండల పరిధిలోని రొయ్యపల్లి గ్రామ సర్పంచ్ అంతారం పోచ గౌడ్ గారి జన్మదిన వేడుకలు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా రొయ్యపల్లి సర్పంచ్ అంతారం పోచ గౌడ్ మాట్లాడుతూ మా నాయకుడు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్యన జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని సర్పంచ్ పోచ గౌడ్ తెలిపారు నాకు జన్మదిన వేడుకలు తెలిపిన నర్సాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డికి అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## జన విజ్ఞాన వేదిక (జీఎం) జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక





హుజూర్ నగర్: సెప్టెంబర్, 28 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలోని విశ్వతేజ పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు చెలిమెల రాజేశ్వర్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు రాష్ట్ర బాధ్యులు డాక్టర్ అందె సత్యం నేతృత్వంలో సూర్యాపేట జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. సూర్యాపేట జనవిజ్ఞాన వేదిక(జెవివి)జిల్లా అధ్యక్షునిగా కలకుంట్ల సైదులు, ప్రధాన కార్యదర్శిగా షేక్ జాఫర్, కోశాధికారిగా డాక్టర్ క్రాంతి కుమార్, గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ విజయ మోహన్ , డిఎన్ స్వామి, చందా శ్రీనివాస్, తల్లాడ రామచంద్రయ్య ఉపాధ్యక్షులుగా బడుగుల సైదులు, దేవరశెట్టి నాగరాజు, జక్కుల వెంకటేశ్వర్లు (జె. వి ), డాక్టర్ పుట్టపాక అంజయ్య, ఆర్ రామ నరసయ్య, బట్టు సునీత సహాయ కార్యదర్శులుగా పుప్పాల కృష్ణమూర్తి, వల్లంపట్ల దయానంద్, నిమ్మనగోటి నరసయ్య, ఎం సతీష్, ఎల్ చినబాబు మహిళా కార్యదర్శిగా సపావత్ స్వప్న మరియు చెకుముకి కన్వీనర్ గా మక్బూల్ పాషా, శ్రీరామ ఆంజనేయులు, విద్యా సబ్ కమిటీ కి ముక్కామల జానకిరామ్, చేపూరి నరసింహారావు, బి ముత్యాలు, సమత సబ్ కమిటీకి ఉద్దోజు జ్యోతి, పి. సరిత, ఐ. జ్యోతి సోషల్ మీడియా కమిటీకి వై. వీరాంజనేయులు, ఆరోగ్య సబ్ కమిటీకి డాక్టర్ అభిరామ్, డాక్టర్ గంపల శిరీష,శాస్త్ర సమాజం సబ్ కమిటీకి కోడి లింగయ్య, జక్కుల లక్ష్మణ్, సామాజిక న్యాయం సబ్ కమిటీకి ఆర్జీ ప్రకాష్, సాంస్కృతిక కమిటీకి టీ లోకేష్, బి జగన్ నాయక్, బుర్రి వీరయ్య పర్యావరణం సబ్ కమిటీకి బూర వెంకటేశ్వర్లు, కర్నె వెంకటేశ్వర్లు జక్కుల జయరాం ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతన ఎన్నికైన జిల్లా అధ్యక్షులు కలకుంట్ల సైదులు, ప్రధాన కార్యదర్శి షేక్ జాఫర్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో జన విజ్ఞాన వేదిక కార్యక్రమాలను ఇంకెంతో మునుముందుకు తీసుకెళ్తామని ప్రజల్లో చైతన్యం విద్యార్థుల్లో సైన్సు దృక్పథాన్ని అలవరచటానికి సైన్స్ కార్యక్రమాలను చేపడతామని తెలియజేశారు.

## దేశ ఎన్నికల ప్రధాన అధికారి గ్యానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

### మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి

సూర్యాపేట టౌన్ : స్వతంత్ర ప్రతిపతిగల భారత దేశ ఎన్నికల ప్రధాన అధికారి శ్రీ గ్యానేష్ కుమార్ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వానికి తొత్తు గా మారి దేశం లోని 13 కోట్ల మంది పౌరులకు ఓటు హక్కు లేకుండా చేసి భారత రాజ్యాంగ హక్కు కు తీవ్రమైన నేరానికి పాల్పడి నారని. ఎన్నికల కమీషన్ సభ్యుల అభిప్రయాలకు తొక్కి పెట్టి సర్ ద్వారా జరుగుతున్న అన్యాయాన్ని 10 సార్లు జరిగిన సమావేశం లో 14 సార్లు లోపాలను ఎత్తి చూపిన కేంద్రం లోని మోడీ ప్రభుత్వానికి అనుకూలంగా, ప్రతి పక్ష రాష్ట్రాల ఓటర్లను తొలిగించడం వల్ల బీజేపీ ప్రభుత్వానికి సహాయ పడ్డారని అలాంటి గ్యానేష్ కుమార్ ను రాజ్యాంగ బద్దంగా శిక్ష వేయాలని నాగార్జున రెడ్డి డిమాండ్ చేసారు.. దేశ రాజధాని ఢిల్లీ నగరం లో జంతర్ మంతర్ దగ్గర నిరసన చేస్తున్న యువకులపై లాఠీ ఛార్జి, అక్రమ అరెస్ట్ లను అపాలని నాగార్జున రెడ్డి కోరారు.. ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మా ది వెంకటేశ్వర్లు అధ్యక్ష వహించగాసీపీఎం సీనియర్ నాయకులు బొమ్మి డి లక్ష్మి నారాయణ,వేల్పుల వెంకన్న, మేఖరబోయిన శేఖర్, వీర బోయిన రవి, జె నర్సింహా రావు, ఉప్పుల రమేష్,తదితరులు పాల్గొన్నారు.



## సమృద్ధిగా వర్షాలు, రైతుల సంక్షేమం కోసం మృత్యుంజయ లక్ష జప యజ్ఞం

### గురువులు చూపిన సన్మార్గంలో నడవాలి: మాజీ మంత్రి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్ , సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే): ప్రతి ఒక్కరూ ఇతరులకు హాని తలపెట్టకుండా ధర్మమార్గంలో నడవాలని, గురువులు చూపిన సన్మార్గాన్ని అనుసరించాలని మాజీ మంత్రి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు పిలుపునిచ్చారు. సోమవారం బర్దీపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో లోకకల్యాణం, సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతుల సంక్షేమం కాంక్షిస్తూ నిర్వహించిన శత సహస్ర లక్ష జప యజ్ఞంలో వారు పాల్గొన్నారు. అనంతరం జ్యోతిర్లింగాలకు రుద్రాభిషేకం, మహామంగళహారతి నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతులు అవధూతగిరి మహారాజ్, డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన లక్ష జప యజ్ఞంలో ప్రజాప్రతినిధులు పాల్గొని పూర్ణాహుతి సమర్పించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేలను శాలువాలతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ శివకుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండప్ప, కేతకీ సంగమేశ్వర ఆలయ మాజీ చైర్మన్ నీలా వెంకటేశం, పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశం, సంజీవ్ రెడ్డి, కౌన్సిలర్ సుజిత విశ్వేశ్వర్, సర్పంచులు రాజు, సోహెల్, మొగులయ్య, నాయకులు శశివర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**